తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-13- సెప్టెంబర్- 2025 | సంపుటి : 3 | సంచిక : 108 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# దక్షిణ భారత కుంభమేళా తరహాలో
# గోదావరి పుష్కరాలు

- గోదావరి తీరం వెంట ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం
- 74 ప్రాంతాల్లో శాశ్వత ఘాట్ల నిర్మాణం ప్రణాళిక
- లక్షలాది భక్తుల రాకను దృష్టిలో ఉంచుకున్న ఏర్పాట్లు
- కేంద్ర పథకాలతో సమన్వయం సాధించాలని సీఎం సూచనలు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

# సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయి

- తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుంది
- మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**



సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు.

మిగతా 2లో

# యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ
- జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నాయని వెల్లడి



**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిరదని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు.

మిగతా 2లో



# మంచిర్యాల జిల్లాలో పులి సంచారం

- జన్నారం మండలంలో రహదారిపై పులి దర్శనం
- వాహనదారుల్లో భయాందోళన, రాకపోకలు నిలిచిపోయిన ఘటన
- ఫోన్లలో పులి వీడియోలు, ఫోటోలు బంధించిన స్థానికులు
- అటవీ శాఖ హెచ్చరిక: జాగ్రత్తలు తప్పనిసరి
- పులి పట్టుబడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

**జన్నారం, (తెలంగాణ ముచ్చట్లు)**

మంచిర్యాల జిల్లాలో పులి సంచారం స్థానికులలో కలకలం రేపింది. జిల్లాలోని జన్నారం మండలంలో శుక్రవారం ఉదయం రహదారిపై పులి కనిపించింది.

మిగతా 2లో

# రెచ్చిపోయిన దుండగులు

## వ్యాపారిని బెదిరించి ఏకంగా రూ.40లక్షలను లాకున్నారు

**రంగారెడ్డి, (తెలంగాణ ముచ్చట్లు):**



తెలంగాణలో క్రైమ్ రేటు తక్కువగా ఉందని పోలీసు అధికారులు చెబుతున్నా నగరంలో నేరాలు మాత్రం ఆగడం లేదు. పోలీసులు ఎంత నిఘా పెట్టినా, భద్రతా చర్యలు చేపట్టినా నేరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎక్కడో ఓ చోట అక్రమార్కులు తమ పనితనాన్ని చూపెడుతూనే ఉన్నారు. తాజాగా.. నగరంలోని శంకర్ పల్లి మున్సిపాలిటీలో మరోసారి అక్రమార్కులు రెచ్చిపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన స్టీల్ వ్యాపారిని బెదిరించి రూ.40లక్షలను దుండగులు లాకున్నారు. అయితే.. డబ్బుతో పారిపోతుండగా కొత్తపల్లి వద్ద దుండగుల వాహనం బోల్తాపడినట్లు పేర్కొన్నారు. దీంతో కొంత నగదు అక్కడే వదిలేసి పారిపోయినట్లు చెప్పారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నట్లు వివరించారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడిరచారు.



# రాష్ట్రంలో అతి భారీ వర్షాలు

- రాష్ట్రంలో వర్షా ల ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు
- ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక
- మంచిర్యాల నుంచి కామారెడ్డి వరకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

మిగతా 2లో



# సింగరేణిలో మనదే గెలుపు

## సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాం

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్‌ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం(ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) జరిగింది. ఇటీవల హెచ్‌ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు.

మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# దక్షిణ భారత కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

పుష్కరాల నిర్వహణను శాశ్వత ప్రాతిపదికన చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులను కల్పించాలని ఆయన స్పష్టంచేశారు. పుష్కర స్నానాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, తాగునీరు, రహదారులు, పార్కింగ్, ఘాట్ల నిర్మాణం వంటి సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రులు, సలహాదారులు, అధికారులతో సీఎం ఏర్పాట్లను సమీక్షించారు.



మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నది 560 కిలోమీటర్ల తీరం వెంట 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు ధర్మపురి, కాళేశ్వరం వంటి ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అక్కడి అభివృద్ధి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని సీఎం సూచించారు.

ఒకే రోజు లక్షలాది మంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున రహదారులు, పార్కింగ్, తాగునీరు, వసతి వంటి సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆయన అన్నారు. మహా కుంభమేళా వంటి అనుభవం ఉన్న కన్సల్టెన్సీలను నియమించుకుని, ప్రతి ఆలయం కోసం ప్రత్యేక ప్రాజెక్టు నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సమన్వయం సాధించాలని సీఎం సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ పొందేలా పనుల జాబితాను సిద్ధం చేయాలని, పర్యాటక, నీటిపారుదల, దేవాదాయ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

# సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.



# జర్నలిస్టులను భయపెడుతారా..?

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన టీ న్యూస్ ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు.

రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతి భద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిరదని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మంచిర్యాల జిల్లాలో పులి సంచారం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సింగరాయపేట దొంగపెల్లి రహదారి పక్కన ఉన్న కల్వర్టుపై కూర్చొని గాండ్రిస్తూ కనిపించింది. దీంతో వాహనదారులు కాసేపు అక్కడే ఆగిపోయారు. పులిని తమ ఫోన్లలో బంధించారు. కాసేపటికి పులి అక్కడి నుంచి వెళ్లిపోవడంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. అయితే, పులి సంచారం నేపథ్యంలో వాహనదారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరించారు. ఒంటరిగా వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. పులిని బంధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

# రాష్ట్రంలో అతి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రేపు నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ



మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. ఎల్లుండి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం నాడు ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# సింగరేణిలో మనదే గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు. 'కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ... సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారు. ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది. ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.' అని కవిత అన్నారు. టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదని చెప్పిన కవిత..




గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు.. వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు. ' నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచేంత సీన్ లేదు. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి. గతంలో కేసీఆర్ గారు చెప్పారనే టీబీజీకేఎస్‌కు ఓటు వేశారు. కేసీఆర్ గారు ఇప్పుడు అధికారంలో లేరు. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు సమాధానం చెప్పాలి. ప్రతి క్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారు. టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారు. కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదు. సింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. దీని మీద టీబీజీఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

# వాటర్ వాష్ సెంటర్ ప్రారంభం

**– స్వయం ఉపాధిని ప్రోత్సహించిన పరమేశ్వర్ రెడ్డి**

కాప్రా, సెప్టెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, మీర్పేట్ హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ వాష్ సెంటర్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి రంగంలోకి వచ్చి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకొని సమాజానికి ఉపయోగపడే వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని పొందడం ద్వారా వ్యాపారం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కప్పర్ సాయి కిరణ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బండిరాల కిషోర్, రాయని ఉదయ్ కిరణ్, మల్లేష్, సురేష్, అజీజ్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఆకాష్, మహేందర్, బాల కృష్ణ, బీసీ సంగం జేఏసీ చైర్మన్ వెంకన్న, రాజు, నవీన్, గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 12, తెలంగాణ ముచ్చట్లు;** శుక్రవారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన చింతకాని మండల హౌసింగ్ ఏఈ సుప్రియ మరియు గ్రామ సెక్రెటరీ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కోశాధికారి పంది మురళీకృష్ణ మరియు ఇతరులు లబ్ధిదారులు పాల్గొన్నారు ఇందులో భాగంగా హౌసింగ్ ఏఈ గారు లబ్ధిదారులకు తగు సూచనలు చేసి ఇంటి నిర్మాణాలను తొందరగా నిర్మాణం చేసుకోవాల్సిందిగా సూచించారు.



## ఆ ఘనత ఏచూరికే దక్కుతుంది : మల్లూరు చంద్రశేఖర్

**వేంసూరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు ):** వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు అధికారులను ప్రశ్నించేలా చేసిన సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం, పోడు పట్టాలు వంటి కీలకమైన నిర్ణయాలు యుపిఎ ప్రభుత్వం కాలంలో అమలులోకి రావడానికి సీపీఎం నేత సీతారం ఏచూరి చేసిన కృషి మరువలేనిది. ఆ ఘనత ఏచూరికే దక్కుతుంది అని పేర్కొన్నారు. సభ ప్రారంభంలో ఏచూరి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డంకర శ్రీను, తుంగా శేషయ్య, ఈడా రామారావు, వీరయ్య, హరి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకోటలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**సేవా-పక్వాడ ప్రారంభానికి ఏర్పాట్లు**

**కొత్తకోట,సెప్టెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** భారతీయ జనతా పార్టీ కొత్తకోట పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానికంగా డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి స్వగృహంలో జరిగింది. పట్టణ అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భారత్ భూషణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ.రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు (సెప్టెంబర్ 17) నుంచి గాంధీ జయంతి (అక్టోబర్ 2) వరకు సేవాపక్వాడ పేరుతో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ ప్రజల ఆశయాలను నెరవేర్చేలా మోడీ 11 సంవత్సరాల విజయవంతమైన పాలనను గుర్తు చేస్తూ ఈ సేవా కార్యక్రమాలు ప్రతి స్థాయిలో నిర్వహించనున్నామని తెలిపారు. అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సేవా పక్వాడలో భాగంగా ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ప్రతి కేంద్రంలో కనీసం 75 మంది రక్తదానం చేసేలా చూడాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ నెల 18వ తేదీన స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, గ్రామాల పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేలా ర్యాలీలు, ప్రదర్శనలు కూడా చేపట్టాలని చెప్పారు.జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భారత్ భూషణ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 21న బూత్ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ఆవుల రాఘవేందర్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# సోషల్ మీడియా తప్పుడు వార్తలు నమ్మకండి

**అసత్య కథనాలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు**

**విలేకరుల సమావేశంలో సాయిరాం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్**

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 12, తెలంగాణ ముచ్చట్లు;**

"ఠాగూర్ సీన్ రిపీట్ మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు వార్తలను నమ్మవద్దని, అటువంటి తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఖమ్మంలోని సాయిరాం ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ అన్నారు. ఐఎంఏ నాయకులతో కలిసి ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ... సాయిరాం హాస్పిటల్ పై కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని కలిగించే విధంగా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. 13 సంవత్సరాల బాలుడు కామెర్లు, తీవ్రమైన లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ నాటు వైద్యం తీసుకుంటూనే హైదరాబాద్ స్థాయిలో అనేక ఆసుపత్రులు చుట్టూ తిప్పారని, కొన్ని రోజులపాటు ఓ దేవాలయంలో ఉంచారని పేషంట్ కండిషన్ తీవ్రతరం కావడంతో తమ ఆసుపత్రికి తీసుకొచ్చారని తెలిపారు. ఆ సమయంలో ఐసీయూలో ఉన్న పేషెంట్ బ్రతికే ఉండి కాళ్లు చేతులు ఆడించటం పేషంటు బంధువులు చూశారని తెలిపారు.






దానికి సంబంధించిన వీడియోలు కూడా బంధువులకు చూపించామని రోగి తీవ్రవిషమ పరిస్థితిలో ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని రిఫర్ చేశామని తెలిపారు. పేషెంట్ ను తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యమంలో చనిపోయాడని తెలిపారు. తమ ఆసుపత్రి పై తప్పుడు ప్రచారం చేసేందుకు "ఠాగూర్ సినిమా రిపీట్ మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియా గా అసత్య ప్రచారం చేశారని, తప్పుడు వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐఎంఏ నాయకులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ...డాక్టర్లు తమ వృత్తి ధర్మంలో భాగంగా పేషంటును బతికించడానికి ప్రయత్నం చేస్తారే తప్ప ప్రాణాలు తీయడానికి కాదని అన్నారు. పేషంటు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బాధితులకు ముందే చెప్పడం జరిగిందని, జరిగిన పరిణామంపై డాక్టర్లను దోషులుగా చిత్రీకరించాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా, వివరణ తీసుకోకుండా ఆసుపత్రులు, డాక్టర్లపై తప్పుడు వార్తలు రాసి బదనాం చేయాలనుకోవడం అవివేకం అని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ జంగాల స్వాతి, డాక్టర్ విజస్ వర్మ, డాక్టర్ సుజేంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్‌లో వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాల మండప పూజ

**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):**

శరణ్ నవరాత్రుల సందర్భంగా గాంధీ పార్క్‌లో దసరా నవరాత్రుల మండపం పూజ వైభవంగా జరిగింది. మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పూజలో హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండపానికి పుష్పాలంకరణలు, దీపాలంకరణలు చేసి భక్తులను ఆకట్టుకునేలా అలంకరించారు.సుధాకర్, కేశవ, సురేష్, గోపాల్, చేరన్, అనిల్, బంటి, విజయ్, శ్రీధర్, కిరణ్, రాజని, శ్రీకాంత్, నవీన్, రాము, నాగరాజు, బాలకృష్ణ, సాయి, నందు, అభిషేక్ తదితరులు మిత్రబృందంతో కలిసి పూజలో పాల్గొన్నారు. భక్తులు కలసి దేవిని ఆరాధిస్తూ శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు.నిరుగొండ జగదీశ్ మాట్లాడుతూ, “సాంప్రదాయాలను కాపాడుతూ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం మా ఉద్దేశ్యం. ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందకరం” అని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు హర్షాతిరేకంగా స్పందించారు.





# నింగికెగిసిన తార విప్లవ యోధుడు సీతారాం ఏచూరి





**సిపిఎం ఆధ్వర్యంలో తొలి వర్ధంతి సందర్భంగా ఘనంగా జోహార్లు**

**మౌలాలి, సెప్టెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** విప్లవ తారగా, భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన సీతారాం ఏచూరి తొలి వర్ధంతిని శుక్రవారం పిఎన్ నగర్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెనినిస్టు (సిపిఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు,కార్యకర్తలు ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు.సిపిఎం మౌలాలి డివిజన్ కార్యదర్శి పి. మంగ మాట్లాడుతూ -“పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు సీతారాం ఏచూరి. పేదవాడి పక్షాన నిలబడి పోరాడిన కమ్యూనిస్టుల కారణంగా ఎన్నో కాలనీలు, ఇళ్ల స్థలాలు ఏర్పడ్డాయి. అనేక ఉద్యమాలకు ఆయన ఊతమిచ్చారు.స్వార్థమెరుగని ఆయనలాంటి నాయకుడు మన ముందుండకపోవడం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరం నష్టంగా మిగిలింది. ఆయన ఆశయ సాధన కోసం పేదల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం. కమ్యూనిస్టు రాజ్యాన్ని నెలకొల్పేవరకు అలుపెరుగని కృషి చేస్తాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి. పద్మ, సంగీత, ఎల్లమ్మ, సుక్కమ్మ, విజయ, పద్మావతి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని జోహార్లు అర్పించారు.

# తెలంగాణ ఆర్టీసీ – యాత్ర దానానికి శ్రీకారం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** ఆర్టీసీ కంటోన్మెంట్ డిపో పరిధిలో సామాజిక బాధ్యతల్లో భాగంగా “యాత్ర దానం” అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనాధలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ హాస్టల్లు, గురుకులాల్లో చదివే పేద విద్యార్థులు పుణ్యక్షేత్రాలు, విహార ప్రాంతాలను సందర్శించాలనే కోరిక ఉన్నా ఆర్థిక పరిస్థితుల కారణంగా వెళ్ళలేకపోతున్నారు. వీరి సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ముందుకొచ్చి ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.వ్యక్తులు తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలలో భాగంగా ఆనందదాయకమైన రోజుల్లో విరాళాలను అందించవచ్చు. వీటి ద్వారా అనాధలు, వృద్ధులు, దివ్యాంగులు, విద్యార్థులను పుణ్యక్షేత్రాలు, ప్రకృతి ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను అందజేస్తుంది.ఎన్.ఆర్.ఐలు, కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములై విరాళాలను అందించవచ్చు. విరాళాల ఆధారంగా కిలోమీటర్ల ప్రాతిపదికన ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను పంపిస్తారు. విరాళాలు అందించాలనుకునే వారు లేదా మరింత సమాచారం కావాలనుకునే వారు క్రింది నెంబర్లను సంప్రదించగలరు:99592 26143,73829 24742.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ!

**సత్తుపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రావుల రాజబాబు అధ్యక్షతన జరిగిన సభలో సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడారు.

వారు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగి దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు. శ్రామిక జీవుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇటువంటి చర్యలను ఐక్య పోరాటాలతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

లాగే, అణగారిన వర్గాల అభ్యున్నతికి పార్లమెంటులో గళమెత్తిన దార్శనికుడు ఏచూరి అని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం రావడంలో ఆయన ప్రముఖపాత్ర వహించారని అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను ఎదుర్కొని ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసిన నాయకత్వం ఏచూరిదని అన్నారు. విప్లవ భావాలు, అభ్యుదయ ఆలోచనలు ఆయన జీవిత సారాంశమని కొనియాడారు.

కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు, ఓలేటి శ్రీహరి, గుదే రాము, వలి, భాస్కర్, జిలాని, రామకృష్ణ వెంకన్న, మహిళా సంఘ నాయకులు చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి, రత్నం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**హసన్ పర్తి, సెప్టెంబర్ 12( తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో అరవింద్ ఫార్మా ఫౌండేషన్,బ్లాచివ్ టెక్నాలజీ,స్వాన్ టరబిన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో లైబ్రరీ,కంప్యూటర్ ల్యాబ్,ఆడిటోరియం,అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్మించగా శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఎస్పీ సిహెచ్.రూపేష్ ఐపిఎస్ లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించుకునేలా సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా సృజనాత్మక ఆలోచనలకు వేదికగా ఈ సదుపాయాలు తోడ్పడుతాయని అన్నారు.విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు వచ్చి సహకరించడం శుభ పరిణామమని ఆధునిక సాంకేతిక ల్యాబ్ లు, లైబ్రరీలు,ఆడిటోరియం వంటివి ఉండడం వలన గ్రామీణ,పట్టణ విద్యార్థులకు ప్రైవేట్,కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.దాతల సహకారంతో నిర్మించిన ఈ సదుపాయాలు సమాజం విద్యపై చూపుతున్న ఆసక్తికి నిదర్శనమని విద్యార్థులు కృషిచేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఎస్పీ రూపేష్ఐపిఎస్ చిన్నతనం నుంచే పేదరికం జయించి కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నారని గొప్ప పదవిలో ఉన్నప్పటికీ తను చదివిన పాఠశాలకు సేవ చేయాలనే అనుకోవడం ఆయనలోని గొప్ప గుణం అని అభినందించారు. అదేవిధంగా కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు దాతల సహకారంతో 25వేల రూపాయలు, పదివేల రూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.శివకుమార్,డిఐఒ గోపాల్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి,కాలేజ్ ప్రిన్సిపల్ సునీత, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎంలు విజయలక్ష్మి, సుమ,మహర్షి ఫౌండేషన్ అధ్యక్షులు చెన్నూరి రవి, తిరుపతి, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విద్యాసాగర్, సురేందర్ రెడ్డి, యాదగిరి,జ్ఞానేశ్వర్, పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలి

## కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

**చిల్కానగర్, సెప్టెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని శాంక్షన్ అయిన పనులను వెంటనే ప్రారంభించి, కొత్త ప్రతిపాదనలను తయారు చేయాలని వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కార్పొరేటర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి డీజీఎం రజనీకాంత్,



మేనేజర్ లావణ్య, సత్యనారాయణ మరియు ఇతర వాటర్ వర్క్స్ సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో చిల్కానగర్, బీరప్పగడ్డ, 25 కాలనీ ప్రాంతాల్లో నీటి సరఫరా మరియు సీవరేజ్ పైప్‌లైన్ల నిర్మాణానికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే శాంక్షన్ అయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, పనులు జరుగుతున్న సమయంలో కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు.కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, “ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, పనులను వేగంగా పూర్తి చేయాలి. నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా, సమగ్రంగా, సమయానికి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ సిబ్బంది మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.





# వనపర్తి విజిలెన్స్ కమిటీ బుద్ధారం గురుకుల సందర్శన

## భోజన వసతి, పరిశుభ్రతపై సమీక్ష

**వనపర్తి,సెప్టెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సి. విశ్వంబాబు, ద్యారపోగు వెంకటేష్, జి. వెంకటేష్, బీరప్ప, చిన్నమ్మ తామస్ పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో భోజనం చేస్తూ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహాలు, కిచెన్ రూమ్, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. భోజనంపై ఎలుకల సమస్య ఉందన్న ప్రచారం తప్పుడు అని కమిటీ పేర్కొంది. "ఎలుకలు కనిపించాయి కానీ భోజనాన్ని కరవలేదని, ముందు జాగ్రత్తగా గోపాలపేట పీహెచ్‌సీలో విద్యార్థులకు వైద్యం చేయించాం. కోతుల బెడద ఎక్కువగా ఉంది" అని విద్యార్థులు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యార్థుల కోసం మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విద్యార్థుల చదువు, భోజన సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. అకాల వర్షాలు కురుస్తున్న సందర్భంలో విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని విజిలెన్స్ కమిటీ సభ్యులు సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాలపై అందజేత



**పెద్దమందడి,సెప్టెంబర్12(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన పిడుగు రమేష్ చిన్న కుమారుడు శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, మృతుడి కుటుంబానికి తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబానికి రూ.5,000/ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తూడి మేఘారెడ్డి చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి. రమేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సి. ఆంజనేయులు, బాలు, సి. యాదగిరి, పృధ్వి కుమార్, పిడుగు సత్యన్న, నాగరాజు, బి. చంద్రశేఖర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పక్కన పెట్టి మతోన్మాదాన్ని పెంచుతున్న మోడీ ప్రభుత్వం

## సిపిఎం నేత కృపసాగర్ విమర్శ



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో నిర్వహించిన సభలో సిపిఎం సీనియర్ నాయకుడు కృపసాగర్, దేశంలో ప్రజా సమస్యలను పక్కన పెట్టి మత విద్వేషాన్ని పెంచుతున్న మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ గుంటి లక్ష్మణ్ మండల కార్యదర్శిగా అధ్యక్షత వహించారు.కృపసాగర్ మాట్లాడుతూ, “ఏచూరి గొప్ప నాయకుడు. వామపక్ష పార్టీలు మరియు ఇతర ప్రజాస్వామ్య శక్తులను ఏకీకృతం చేసి ‘ఇండియా’ కూటమిని ఏర్పాటు చేసిన దూరదృష్టిగల నేత. అగ్రవర్ణ కుటుంబంలో పుట్టినా, సెక్యులర్ భావాలతో పెరిగారు. మతాలకు అతీతంగా వివాహం చేసుకుని సామాజిక సమానత్వానికి ఆదర్శంగా నిలిచారు. విద్యార్థిగా ఉన్న సమయంలోనే వామపక్ష భావాల వైపు ఆకర్షితులై, దేశస్థాయి విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. రెండు సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, రెండు సార్లు పార్లమెంటు సభ్యుడిగా పనిచేశారు,” అని కొనియాడారు.ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా, రాజ్యాంగాన్ని మార్చాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కుట్ర చేస్తున్నదని ఆయన విమర్శించారు. “భారతదేశం అనేక మతాలు, కులాలు, భాషలతో కూడిన వైవిధ్య దేశం. ఈ వైవిధ్యాన్ని ఛిద్రముచేసి, మత విద్వేషాన్నిరెచ్చగొడుతోంది ప్రభుత్వం. దీన్నిసిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది,” అని స్పష్టం చేశారు.అలాగే, పెరుగుతున్న,ధరలు, పెట్రోలు -డీజిల్ -వంటగ్యాస్ భారాలు, కనీస వేతనాల అమలు లేకపోవడం, రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోవడం వంటి ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. “కొత్త పరిశ్రమలు, విద్యాసంస్థలు రాకపోగా, మైనారిటీలపై, మహిళలపై, దళితులపై దాడులు పెరుగుతున్నాయి. నిరుద్యోగం అధికంగా ఉంది. ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది,” అని తీవ్రంగా దుయ్యబట్టారు.

రాష్ట్ర ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పిస్తూ, “కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలను గొప్పగా ప్రకటించినా, అమలు చేయడంలో విఫలమైంది. ప్రజలను మోసం చేస్తే, శ్రీలంక లేదా నేపాల్ తరహా సంక్షోభానికి దారి తీసే ప్రమాదం ఉంది,” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండల్, శ్రీనివాస్, పార్టీ నాయకులు సూర్యకుమార్, ప్రదీప్ దాస్ గుప్తా, హేమలత, సుమలత, యాదగిరి, కేశవులు తదితరులు పాల్గొని, ఏచూరికి నివాళులర్పించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారా ప్రతిఘటిస్తామని నినదించారు.

# రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా? మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 12, తెలంగాణ ముచ్చట్లు;** రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా? యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలను బయటపెట్టినందుకు ఖమ్మం జిల్లా టీన్యూస్ జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఖండిస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల యూరియా కోసం పడుతున్న సమస్యలను ప్రస్తావించినందుకు జర్నలిస్టును వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం సరికాదని, రైతుల సమస్యను పరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలి కానీ జర్నలిస్టుల పైన కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నామ డిమాండ్ చేశారు.



## అమెరికా బిడ్డల ఆదరణ మరువలేను: వద్దిరాజు

### మున్నూరు కాపుల ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 12, తెలంగాణ ముచ్చట్లు:**

ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన రాజ్యసభ ఎంపీ ముద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. స్థానిక బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు ప్రముఖులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు ప్రముఖుల సమక్షంలో ఆయనను భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడి మున్నూరు కాపు బిడ్డలు చూపిన ఆదరణ, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని అన్నారు. కొద్ది రోజుల తన పర్యటనలో అందర్నీ కలవలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ మున్నూరు కాపులంతా అక్కడ కమ్యూనిటీ అవసరాల కోసం భవనాలు నిర్మించాలని తాను చేసిన సూచనకు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ తోపాటు అక్కడి కుల బంధువులు అందరూ ఆమోదించారని గుర్తు చేశారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మున్నూరు కాపులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మున్నూరు కాపులు ఇతరులను గౌరవించడంలో ఎప్పుడు ముందుంటారని అన్నారు. బిసీ కులాల్లోని ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని పోతూ మున్నూరు కాపు కులాన్ని కూడా బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రముఖులు మేకల భిక్షమయ్య, పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, కనకం జనార్ధన్, కార్పొరేటర్లు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, మాటేటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ ,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేకల నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు పిన్ని కోటేశ్వరరావు, యాసా రామారావు, గుళ్లపల్లి శేషగిరిరావు, ఎర్రా అప్పారావు, యూత్ నాయకులు తోట రమేష్, వివిధ నియోజకవర్గాల బాధ్యులు, మాధురి మధు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపారవేత్త దారుణ హత్య.. ప్రజల్లో ఆందోళన

**కాప్రా, సెప్టెంబర్ 12(తెలంగాణ ముచ్చట్లు) :**

హైదరాబాద్ నగరంలోని రాచకొండ కమిషనరేట్ లో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీర్పేట్ హెచ్.బి. కాలనీలో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని దుండగులు వ్యాపారవేత్త శ్రీకాంత్ రెడ్డిని దారుణంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం, ప్రాథమిక దర్యాప్తులో ధనరాజ్, జోసెఫ్ అనే ఇద్దరు నిందితులు ఈ ఘటనకు కారణమని గుర్తించారు. హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.నగర మధ్యలోనే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం ప్రజల్లో తీవ్ర భయాందోళనలకు కారణమైంది. ముఖ్యంగా, మీర్పేట్ హెచ్. బి. కాలనీ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో సరైన భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఇటువంటి సంఘటనలు ఎక్కువయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. “నిత్యం జనసమ్మర్ధంగా ఉండే మా ప్రాంతంలో పెట్రోలింగ్ సరైన విధంగా లేదు. పోలీసులు కేవలం పేరు కోసం మాత్రమే ఉన్నట్లు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారాలు నడపడం కష్టంగా మారింది,” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాచకొండ కమిషనరేట్ కార్యాలయం పక్కనే ఉన్నప్పటికీ, సరైన భద్రత లేకపోవడం, పోలీసుల స్పందనలో ఆలస్యం కారణంగా నేరాలు పెరుగుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. “రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు నివసించే ప్రాంతంలో, బహిరంగంగా హత్యలు జరగడం అసహనం కలిగిస్తోంది,” అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు పోలీసులపై తీవ్రంగా స్పందిస్తూ, తక్షణమే పెట్రోలింగ్‌ను పెంచాలని, నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. అలాగే, నిఘాను మెరుగుపరచేందుకు సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, ప్రజలతో సమావేశాలు నిర్వహించి భద్రతపై అవగాహన కల్పించాలని కోరుతున్నారు. రాచకొండ కమిషనరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ, నేరాలు పెరుగుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసుల వైఫల్యం వల్లే హంతకులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, ఇది నగర శాంతికి భంగం కలిగించే పరిస్థితిగా మారిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం, పోలీసు అధికారులు తక్షణమే స్పందించి, భద్రతను మెరుగుపరచాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఖతార్‌కు మద్దతుగా ఏకమవుతున్న మిత్రదేశాలు

ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచకుపడిన నేపథ్యంలో ఖతార్‌కు మద్దతుగా ప్రాంతీయ మిత్ర పక్షాలన్నీ ఏకమవుతున్నాయి. దోహా దాడుల్లో మరణించిన ఆరుగురికి జరిగిన అంత్యక్రియలకు ఖతార్ అమీర్ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి పాల్పడినందుకు శిక్ష పడేలా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును న్యాయస్థానం ముందు నిలబెట్టాలని ఖతార్ ప్రధాని పిలుపిచ్చారు. మరోవైపు గాజాను ఇజ్రాయిల్ బలగాలు దాడులతో హోరెత్తిస్తున్నాయి. గురువారం నాటి దాడుల్లో 32మంది మరణించారు. వీరిలో ఆహారం కోసం వెళ్ళి మృతి చెందినవారు పదిమంది వున్నారు. ఇప్పటికే గాజా దక్షిణ ప్రాంతం కిక్కిరిసిపోయి వుండగా, 10 లక్షలమందికి పైగా ప్రజలు గాజా నగరాన్ని వదిలి వెళ్ళాలంటూ ఇజ్రాయిల్ బలవంతంగా వారిని వెళ్లగొట్టే ఆదేశాలు జారీ చేయడంపై మానవ హక్కుల సంఘాలు, మానవతా సాయమందించే సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. దోహాపై దాడులను శాంతియత్నాలకు విఘాతంగా హమాస్ అభివర్ణించింది. ఈ మేరకు హమాస్ ప్రతినిధి ఫజ్వి బర్హూమ్ టీవీలో ఒక ప్రకటన చేశారు. దోహాలో చర్చలు జరుపుతున్న హమాస్ ప్రతినిధి బృందాన్ని మట్టుబెట్టాలని ప్రయత్నించడం, పైగా విదేశాల్లోని హమాస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటామంటూ బెదిరించారంటే 23మాసాలుగా యుద్ధం కొనసాగించినా ఇంకా వారనుకున్నది చేయడంలో ఇజ్రాయిల్ విఫలమైందని అర్థమవుతోందని అన్నారు.





# గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతుల ధర్నాకు మద్దతుగా!

### కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్

**పెనుబల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం వద్ద గల గ్రీన్ ఫీల్డ్ హైవే ఇరువైపులా సర్వీస్ రోడ్డు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘీభావంగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ రైతుల పక్షాన నిలిచి మద్దతు తెలిపారు. రైతులు ఈ సందర్భంగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ, చిన్న వంతెనలు మాత్రమే ఉండటంతో ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు వెళ్లలేకపోతున్నాయి. వ్యవసాయ పనులు ఆగిపోతున్నాయి, పంట కోతలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని వివరించారు. రైతుల సమస్యలను ఆత్మీయంగా విన్న దయానంద్ అక్కడికక్కడే గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు ఆర్.ఈ. అమరేందర్, టీ.ఎల్. జేపీతో మాట్లాడారు. అనంతరం రైతులు కోరిన సర్వీస్ రోడ్డు విషయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.





# వాటర్ వాష్ సెంటర్ ప్రారంభం

### స్వయం ఉపాధిని ప్రోత్సహించిన పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా, సెప్టెంబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, మీర్పేట్ హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ వాష్ సెంటర్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి రంగంలోకి వచ్చి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకొని సమాజానికి ఉపయోగపడే వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని పొందడం ద్వారా వ్యాపారం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కప్పర్ సాయి కిరణ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బండిరాల కిషోర్, రాయని ఉదయ్ కిరణ్, మల్లేష్, సురేష్, అజీజ్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఆకాష్, మహేందర్, బాలకృష్ణ, బీసీ సంగం జేఏసీ చైర్మన్ వెంకన్న, రాజు, నవీన్, గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడికి 27 ఏళ్ల జైలు

బ్రెజిల్ రాజకీయాల్లో సంచలనం నమోదైంది. దేశంలో తిరుగుబాటుకు యత్నించారన్న ఆరోపణలతో నమోదైన కేసులో మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను దోషిగా తేల్చిన సుప్రీం ఫెడరల్ కోర్టు, ఆయనకు 27 సంవత్సరాల మూడు నెలల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు సభ్యుల ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు బోల్సోనారోను దోషిగా నిర్ధారిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. తిరుగుబాటుకు కుట్ర పన్నడం, ప్రజాస్వామ్య పాలనను హింసాత్మకంగా రద్దు చేసే ప్రయత్నం, సాయుధ క్రిమినల్ సంస్థలో భాగస్వామ్యం, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించడం, వారసత్వ సంపదను ధ్వంసం చేయడం వంటి ఐదు కీలక అభియోగాలపై 70 ఏళ్ల బోల్సోనారోను దోషిగా తేల్చారు. జస్టిస్ కార్మెన్ లూసియా, జస్టిస్ క్రిస్టియానో జానిన్ గురువారం తమ ఓటు వేయడంతో శిక్ష ఖరారైంది. అంతకుముందే జస్టిస్ అలెగ్జాండర్ డి మోరేస్, జస్టిస్ ఫ్లేవియో డీనో కూడా ఆయనను దోషిగా పేర్కొన్నారు. అయితే, ధర్మాసనంలోని జస్టిస్ లూయిజ్ ఫక్స్ మాత్రం బోల్సోనారోను నిర్దోషిగా ప్రకటించారు. ప్రస్తుతం బోల్సోనారో గృహ నిర్బంధంలో ఉన్నారు. ఈ తీర్పుపై 11 మంది సభ్యులు గల పూర్తిస్థాయి సుప్రీం కోర్టు ధర్మాసనానికి అప్పీల్ చేసుకునే అవకాశం ఆయనకు ఉంది. విచారణ తుది దశకు ఆయన వ్యక్తిగతంగా హాజరుకాలేదు. కాగా, 2026 అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా అడ్డుకునేందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బోల్సోనారో గతంలో ఆరోపించారు. ఈ తీర్పుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉందని వ్యాఖ్యానించారు. ‘‘నాతో కూడా ఇలాగే చేయడానికి ప్రయత్నించారు. కానీ వాళ్లు అస్సలు సఫలం కాలేదు’’ అని ఆయన అన్నారు. గతంలో బోల్సోనారోపై విచారణకు ప్రతిగా బ్రెజిల్ వస్తువులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే.



## తాత్కాలిక నాయకత్వంపై అనిశ్చితి

అరాచక పరిస్థితులను, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపాల్‌కు తాత్కాలికంగా నాయకత్వ బాధ్యతలు చేపట్టే విషయమై అనిశ్చితి కొనసాగుతోంది. సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీల్ కర్కి పేరును తొలుత జెన్ జడ్ యువత ప్రతిపాదించారు. కానీ ఆమె వయస్సు, అర్హతల ప్రాతిపదికన ఆందోళనకారులు ఆమె పేరును పక్కకు పెట్టి కుల్మాన్ ఘీజింగ్ పేరును ప్రతిపాదించారని కాంతిపూర్ టివి పేర్కొంది. అయితే ఆందోళనకా రుల్లోనే మరో వర్గం ఇంకా కర్కిని బలపరుస్తోంది. కర్కి కూడా చర్చల్లో పాల్గొంటున్నారు, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఆమె సంసిద్ధంగా కూడా వున్నారని వార్తలు వెలువడుతున్నాయి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ డిస్కార్డ్ ద్వారా ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించగా, మెజారిటీ ప్రజలు సుశీలా కర్కి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తాను రేస్‌లో లేనని ఖాట్మండు మేయర్ బాలేంద్ర షా స్పష్టం చేయడంతో తెరపైకి వచ్చిన మరో పేరు కుల్మాన్ ఘీజింగ్. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఘీజింగ్ ఈ ఏడాది మార్చిలో వివాదాస్పద రీతిలో పదవీచ్యుతుడయ్యారు. ఏళ్ళ తరబడి నేపాల్‌లో కొనసాగిన విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించిన ఘనత ఆయనకు దక్కుతుంది. ఆందోళనల నేపథ్యంలో ప్రధాని ఓలి రాజీనామాతో దేశంలో నెలకొన్న పరిస్థితులను చక్కబరచాలంటే చర్చలే శరణ్యమని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు చర్చల కోసం వారు పిలుపిచ్చారు. ఈ మేరకు నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్‌లెనినిస్ట్), సిపిఎన్(మావోయిస్టు సెంటర్) నేతలు వేర్వేరుగా ప్రకటనలు చేశారు. రాజ్యాంగ చట్రపరిధిలో శాంతియుతంగా సంక్షోభాన్ని పరిష్కరిం చుకోవాల్సిన అవసరం వుందని వారు నొక్కి చెప్పారు. యువత చేసిన డిమాండ్లను రాజ్యాంగ మార్గాల ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ పరిస్థి తుల్లో జెన్ జడ్ కార్యకర్తలు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ వద్దకు చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపేందుకు ఆర్మీచీఫ్ జనరల్ అశోక్ సిగ్దల్‌కు అధికారమిచ్చారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ట్రంప్ సన్నిహితుడి కాల్చివేత

యువ రిపబ్లికన్ ఓటర్లను సమీకరించడంలో కీలక పాత్ర పోషించిన కన్సర్వేటివ్ కార్యకర్త, దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్ బుధవారం హత్యకు గురయ్యారు. ఉటా వ్యాలీ యూనివర్సిటీ కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా ఆయనను కాల్చి చంపారు. 'ఇది మన రాష్ట్రానికి చీకటి రోజు. దేశానికి విషాదకరమైన రోజు' అని ఉటా గవర్నర్ స్పెన్సర్ కాక్స్ తెలిపారు. ఇది రాజకీయ హత్యేనని ఆయన చెప్పారు. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో పాటు మాగా ఉద్యమ ప్రముఖులు కిర్క్‌ను 'అమరవీరుడి'గా అభివర్ణించారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, న్యాయం, అమెరికా ప్రజల కోసం కిర్క్ పోరాడారని ట్రంప్ చెప్పారు. కాల్పులకు ముందు%ా%యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన శిబిరం కింద నిలబడిన కిర్క్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గత పది సంవత్సరాల కాలంలో ఎంతమంది అమెరికన్ ట్రాన్స్‌జెండర్లు మాస్ షూటర్లుగా ఉన్నారో మీకు తెలుసా అని ఓ వ్యక్తి ప్రశ్నించగా చాలా మంది అని కిర్క్ బదులిచ్చారు. ఆ వ్యక్తి మరోసారి అదే ప్రశ్న వేయగా 'ముఠా హింసను లెక్కించాలా వద్దా' అని అడిగారు. కాల్పుల ఘటనలో కిర్క్ ఒక్కరే గాయపడ్డారని అధికారులు ధృవీకరించారు. సంఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాలలో కన్పిస్తున్న వీడియో ఫుటేజ్ ప్రకారం%ా%కిర్క్ మెడపై కాల్పులు జరిగాయి. ఆ సమయంలో ఆయన చేతిలో మైక్రోఫోన్ ఉంది. మెడ నుంచి రక్తం కారుతుండగా కిర్క్ వెనక్కి పడిపోయారు. ఆ వెంటనే ఆయన్ని ఆస్పత్రికి తరలించగా మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటన జరిగిన వెంటనే యూనివర్సిటీని మూసివేశారు. క్యాంపస్‌లో పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అమెరికా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అతి పెద్ద ఉతా వ్యాలీ యూనివర్సిటీలో సుమారు 47 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తొలుత వార్తలు వచ్చినప్పటికీ నిందితుడి ఆచూకీ ఇంకా తెలియలేదని అధికారులు చెప్పారు. ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామని, ఆ తర్వాత విడిచిపెట్టామని ఎఫ్‌బీఐ డైరెక్టర్ తెలిపారు. కాల్పులకు తెగబడిరది ఒక వ్యక్తి మాత్రమేనని అధికారులు చెప్పారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తి అక్కడికి సమీపంలోని ఓ భవనంలో దాక్కుని కార్క్‌పై కాల్పులు జరిపాడని యూనివర్సిటీ చెబుతోంది. అయితే దీనిని పోలీసులు ధృవీకరించలేదు. దుందడుగు అనుభవజ్ఞుడిగా ఉన్నాడని, కార్క్ మెడ పైన గురి పెట్టి కాల్చాడని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. కాల్పుల జరిగిన వెంటనే భయాందోళనలకు గురైన ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీయడం కన్పించింది.

# అమెరికాలో దారుణం.. భారతీయుడి తల నరికిన దుండగుడు


అమెరికాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. భారత సంతతికి చెందిన ఒక వ్యక్తిని, ఆయన కుటుంబ సభ్యులు చూస్తుండగానే ఒక దుండగుడు అత్యంత కిరాతకంగా కత్తితో దాడి చేసి తల నరికి చంపేశాడు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో ఈ నెల 10న జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేవలం ఒక చిన్న గొడవ కారణంగా ఈ ఘోరం జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.పోలీసులు వెల్లడిరచిన వివరాల ప్రకారం, మృతుడిని 50 ఏళ్ల చంద్రమౌళి నాగమల్లయ్యగా గుర్తించారు. డల్లాస్‌లోని డౌన్‌టౌన్ సూట్స్ మోటెల్‌లో ఈ దారుణం జరిగింది. యోర్డానిస్ కోబోస్‌మార్టినెజ్ అనే వ్యక్తిని ఈ దారుణానికి పాల్పడ్డాడు. అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు తన మహిళా సహోద్యోగితో కలిసి మోటెల్‌లోని ఒక గదిని శుభ్రం చేస్తుండగా, చంద్రమౌళి అక్కడికి వెళ్లారు. అప్పటికే పాడైపోయిన వాషింగ్ మెషీన్‌ను ఉపయోగించవద్దని వారికి సూచించారు.అయితే, చంద్రమౌళి ఈ విషయాన్ని నేరుగా కోబోస్‌తో చెప్పకుండా, అతని పక్కనే ఉన్న మహిళా సహోద్యోగికి చెప్పడంతో కోబోస్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. తనను కాదని ఆమెతో మాట్లాడటాన్ని అవమానంగా భావించాడు. వెంటనే తన వద్ద దాచుకున్న కత్తిని బయటకు తీసి చంద్రమౌళిపై దాడికి తెగబడ్డాడు. ప్రాణభయంతో చంద్రమౌళి మోటెల్ పార్కింగ్ స్థలంలోకి పరుగులు తీశారు. అయినా వదలకుండా నిందితుడు అతన్ని వెంటాడి, కిరాతకంగా దాడి చేశాడు. అరుపులు విని బయటకు వచ్చిన చంద్రమౌళి భార్య, కొడుకు అతన్ని కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ నిందితుడు వారిని పక్కకు తోసేసి, చంద్రమౌళి తల నరికేశాడు. అనంతరం తెగిపడిన తలను రెండుసార్లు కాలితో తన్ని, చెత్తకుండీలో పడేసేందుకు ప్రయత్నించాడు. సమీపంలోనే ఉన్న అగ్నిమాపక సిబ్బంది, రక్తం మరకలతో ఉన్న నిందితుడిని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు కోబోస్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తానే కత్తితో చంద్రమౌళిని చంపినట్లు నిందితుడు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. నిందితుడిపై హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# చెప్పాపెట్టకుండా విదేశాలకు వెళ్తున్నారు..

లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భద్రతపై సీఆర్పీఎఫ్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. రాహుల్ గాంధీ భద్రతా ప్రోటోకాల్ పాటించడం లేదని, మాకు సమాచారం ఇవ్వకుండానే ఆయన విదేశాలకు వెళ్లిపోతున్నారంటూ ఆరోపించింది. ఈ మేరకు సీఆర్పీఎఫ్ వీవీఐపీ సెక్యూరిటీ చీఫ్ సునీల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీకి తాజాగా లేఖ రాశారు. ముఖ్యంగా సీఆర్పీఎఫ్ ఎల్లో బుక్ లో పేర్కొన్న ప్రోటోకాల్ లను ఆయన ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఇటలీ (డిసెంబర్ 30 నుండి జనవరి 9 వరకు), వియత్నాం (మార్చి 12 నుండి 17 వరకు), దుబాయ్ (ఏప్రిల్ 17 నుండి 23 వరకు), ఖతార్ (జూన్ 11 నుండి 18 వరకు), లండన్ (జూన్ 25 నుండి జూలై 6 వరకు), మరియు మలేషియా (సెప్టెంబర్ 4 నుండి 8 వరకు) వంటి దేశాలకు రాహుల్ గాంధీ చేసిన విదేశీ పర్యటనలను ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ సునీల్ ప్రస్తావించారు. రాహుల్ గాంధీకి ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్)తో %Z+% కేటగిరీ భద్రతను కల్పిస్తున్నారు. %Z+% ఏఎస్ఎల్ భారీ ముప్పు పొంచి ఉన్న వ్యక్తులకు అందించే అత్యున్నత స్థాయి రక్షణలలో ఒకటి. నేషనల్ సెక్యూరిటీ గార్డు కమాండోలతో సహా దాదాపు 55 మంది భద్రతా సిబ్బంది ఉంటారు. కాగా, రాహుల్ గాంధీకి భద్రత కవరేజ్ గురించి సీఆర్పీఎఫ్ లేఖ రాయడం ఇదే మొదటిసారి కాదు. 2020 నుంచి 2022 వరకు రాహుల్ 113 సార్లు భద్రతా మార్గదర్శకాలను పాటించడం లేదని 2022లో ఆరోపించింది. భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కు కాంగ్రెస్ పార్టీ లేఖ రాయడంతో నాడు సీఆర్పీఎఫ్ ఈ వివరణ ఇచ్చింది.

# 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం..

భారత 15వ ఉప రాష్ట్రపతిగా చంద్రాపురం పొన్నుసామి రాధాకృష్ణన్ ఇవాళ ఉదయం సరిగ్గా 10.11 నిమిషాలకు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా జాతీయ గీతాలాపన చేసిన తరువాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాధాకృష్ణన్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర మంతులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, అశ్విని వైష్ణవ్, తాజా మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఇతర ఎన్డీఏ పక్ష నేతలు హాజరయ్యారు. అదేవిధంగా విపక్షం నుంచి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున



ఖర్గే, ఇండియా కూటమి సభ్యులు ఈ కార్యక్రమానికి అటెండ్ అయ్యారు. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ పక్ష నేతలు అభినందలు తెలిపారు. కాగా, ఉప రాష్ట్రపతి (%పఱషవ ూతీవంఱసవఅ%) ఎన్నికకు ఈ నెల 9న జరిగిన పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, ప్రత్యర్థి ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే, రాధాకృష్ణన్ ఎన్నిక ఖాయం అవ్వడంతో గురువారం ఆయన మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. అయితే, మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము కట్టబెడుతూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

# పేదరికం వైపు అమెరికన్లు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా విధిస్తోన్న టారిఫ్‌లతో తమ సొంత దేశంపైనే తీవ్ర ప్రభావం పడనుందని రిపోర్టులు వస్తున్నాయి. తాను రెండో సారి అధికారంలోకి రాగానే అమెరికా కలల కోసం పోరాడతానని, స్వదేశీయులకు ఉద్యోగాలను కల్పిస్తానని, దిగుమతులపై కఠిన వైఖరి తీసుకుంటానని ట్రంప్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ కోసం చేపడుతున్న చర్యలు ఆ దేశాన్నే ముంచేలా కనబడుతున్నాయి. చైనా, బ్రెజిల్, భారత్ ఇతర దేశాలపై భారీగా వేస్తోన్న సుంకాలతో అమెరికాలో పేదరికం కూడా భారీగా పెరగనుందని సీఎన్ఎన్ ఓ రిపోర్ట్‌లో వెల్లడిరచింది. ట్రంప్ చర్యలతో ప్రభుత్వ కస్టమ్స్ ఆదాయం పెరిగినప్పటికీ దేశంలో పేదరికం పెరుగుతోందని విశ్లేషించింది. దిగుమతులపై అధిక టారిఫ్‌లను విధించడంతో ఉత్పత్తుల ధరలు ఎగిసిపడనున్నాయని.. ప్రజల ఆదాయాలు తగ్గనున్నాయని పేర్కొంది. ట్రంప్ టారిఫ్‌లు 2026 నాటికి సుమారు 8,75,000 మంది అమెరికన్లను పేదరికంలోకి నెట్టవచ్చని అంచనా వేసింది. వీరిలో 3,75,000 మంది పిల్లలు ఉండొొచ్చని విశ్లేషించింది. ఈ రిపోర్ట్‌ను పన్నులకు ముందు ఆదాయం ఆధారంగా లెక్కించింది. అమెరికాలో దిగుమతి ఉత్పత్తులు భారం కావడంతో అక్కడి ప్రజల రోజువారీ అవసరాలైన వస్తువులు గ్రాసరీలు, దుస్తులపై ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇంతక్రితం ఇవి చౌకగా ఉండేవి కానీ ఇప్పుడు టారిఫ్‌లతో ధరలు పెరిగాయి. ట్రంప్ టారిఫ్‌లు ఒక విధంగా అమెరికన్ ప్రజలపైనే పన్ను అని బడ్జెట్ ల్యాబ్ ప్రతినిధి జాన్ రికో పేర్కొన్నారు. టారిఫ్‌లు ఆదాయం మీద కాకుండా వస్తువులు, సేవలపై కాబట్టి తమ ఆదాయ శాతాన్ని



ఆదా చేసేదాని కంటే ఎక్కువగా ఖర్చు చేసే వారిని ఇది మరింత ప్రభావితం చేయనుందన్నారు. యూఎస్ సెన్సెస్ బ్యూరో అంచనా ప్రకారం.. గతేడాది నాటికి అమెరికాలో 36 లక్షల మంది పేదరికంలో ఉన్నారు.

# బీహార్‌లో 112 డ్రైవర్ల ఆందోళన

అసెంబ్లీ ఎన్నికలకు ముందు అన్ని వర్గాల ప్రజల నుంచి బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గతంలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమర్జెన్సీ సర్వీస్ డయల్ 112 డ్రైవర్లు ఆందోళనకు దిగారు. తక్కువ వేతనాలు, పని పరిస్థితులు సక్రమంగా లేకపోవడం, అధికారిక గుర్తింపు లేకపోవడం వంటి వాటికి వ్యతిరేకంగా కొన్ని రోజులుగా డ్రైవర్లు ఆందోళన చేస్తున్నారు. వీరిలో అత్యధికులు మాజీ సైనికులు. పాటాల్నో గార్ధనిబాగ్ నుంచి కార్గిల్ చౌక్ వరకూ మువన్నెల జెండాలు ధరించి మంగళవారం మార్చ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. 2022 జనవరిలో తమకు నెల జీతం రూ.25 వేలుకు పెంచుతామని హామీ ఇచ్చారని, కేవలం రూ.750 పెంచారని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వారాంతపు సెలవు, బీమా వంటి హామీలు కూడా అమలు కావడం లేదని చెప్పారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చ్‌లో బీహార్ నలుమూలల నుంచి వచ్చిన డ్రైవర్లు పాల్గొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత విస్తరిస్తామని హెచ్చరించారు.

# సిట్‌లో సమానంగా హిందూ-ముస్లిం అధికారులు

న్యూఢల్లీ : 2023 అకోలా మతఘర్షణల కేసులో సుప్రీంకోర్టు అపూర్వమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణ కోసం హిందూ ముస్లిం అధికారులు సమాన సంఖ్యలో ఉండే విధంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ప్రభు త్వాన్ని ఆదేశించింది. పోలీసులు తమ యూనిఫామ్ ధరించేటప్పుడు మత, జాతి, కులపరమైన రంగులు తొలగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పోలీసులు ఎలాంటి సామాజిక, వ్యక్తిగత అభిరుచులు, పక్షపాతాలు లేకుండా యునిఫామ్‌కు సంపూర్ణ, చిత్తశుద్ధితో కట్టుబడి ఉండాలని, దురదృష్టవశాత్తూ ఈ కేసులో అలా జరగలేదని అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆటో రిక్షాలో ఒక వ్యక్తిపై నలుగురు వ్యక్తులు దాడిచేసి హత్య చేయడాన్ని 17 ఏళ్ల



మహ్మద్ అఫ్జల్ షరీఫ్ చూశాడు. తరువాత అతనిపై కూడా ఈ వ్యక్తులు దాడి చేశారు. హత్యకు గురైన వ్యక్తిని విలాస్ మహాదేవరావు గైక్వాడ్‌గా గుర్తించారు. అతను ఒక ముస్లింకు చెందిన ఆటో రిక్షాను నడుపుతున్నాడు. గైక్వాడ్‌ను ముస్లిముగా భావించి, హత్య చేశారు. హత్యను స్వయంగా చూసానని అఫ్జల్ తన తండ్రితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండిరచింది. ఆ బాలుడు చేస్తున్న ఆరోపణలు నిజమా.. కాదా.. అనేది పోలీసుల దర్యాప్తు తరువాత వెల్లడవుతుం దని, అసలుకే ఫిర్యాదుపై చర్య తీసుకోవడంలో అకోలా ఎస్‌పి విఫలమవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. 'హిందూ ముస్లింలకు చెందిన సీనియర్ పోలీసు అధికారులతో కూడిన సిట్‌ని ఏర్పాటు చేయాలని, అప్పీ లుదారుడు చేసిన అన్ని ఆరోపణలపై దర్యాప్తు చేపట్టాలని, 2023 మే 13న అతనిపై జరిగిన దాడికి సంబం ధించి ఫిర్యాదు నమోదు చేసి, దానిపై తగిన చర్య తీసుకోవాలని' మహారాష్ట్ర హోం కార్యదర్శిని ఆదేశిం చింది. సిట్ తన దర్యాప్తు నివేదికను మూడు నెలల్లోగా రికార్డు చేయాలని ఆదేశించింది. నిర్లక్ష్యంతో విధులను నిర్వర్తించినందుకు పోలీసు అధికారులపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కూడా రాష్ట్ర హోం కార్యదర్శిని కూడా ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది.

# కొడుకుల వ్యాపారాల కోసమే ఇథనాల్ ప్రమోషన్!..

జాతీయ రాజకీయాల్లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంటే తెలియని వారు ఉండరు. తన మనసులో ఉన్న విషాయాలను కుండబద్దలు కొట్టినట్లు బహిరంగంగా చెప్పే ఆయన మాటలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతూనే ఉంటాయి. అలాంటి నితిన్ గడ్కరీ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను రాజకీయంగా లక్ష్యం చేసుకుని తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ ఢల్లీలో సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చర్స్ వార్షిక సదస్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ విషయంలో వ్యక్తం అవుతున్న ఆందోళనలను నితిన్ గడ్కరీ ప్రస్తావించారు. ఆటోమొబైల్ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో రాజకీయాలు కూడా అలాగే పని చేస్తాయని, కొందరు డబ్బులు చెల్లించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఇందులో నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. అయితే నితిన్ గడ్కరీ విషయంలో సోషల్ మీడియాలో ఏం ప్రచారం జరుగుతోంది? కేంద్ర మంత్రి ఎందుకంతలా రియాక్ట్ కావాల్సి వచ్చింది అనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. ఏ మాత్రం అవకాశం దొరికినా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇథనాల్ పెట్రోల్ అంశాన్ని పబ్లిసిటీ చేస్తూ



వస్తున్నారు. శిలాజ ఇంధనాలు దిగుమతి చేసుకోవడానికి మన దేశం భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ భారం తగ్గించుకునేందుకు ఇథనాల్ ఒక ప్రత్యామ్నాయం అని, అందుబాటు ధరలో స్వదేశంలో ఉత్పత్తి అవుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని చెప్పుకొస్తున్నారు. ఇంత మంచి విషయాలు చెబుతున్న నితిన్ గడ్కరీపై మాత్రం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఇథనాల్ పెట్రోల్ వల్ల వాహనాలు చెడిపోతున్నాయని నెటిజన్లు పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తున్నారు. గతంలో మెరుగైన మైలేజ్ ఇచ్చే వాహనాలు ఈ ఇంధనం వాడకంతో మైలేజ్ ఇవ్వడం లేదని విమర్శిస్తున్నారు. వాహనాలు చెడిపోతున్నాయని వాహనరంగ నిపుణులు చెబుతున్నా ఇథనాల్ ఇంధనాన్ని ప్రమోట్ చేస్తున్న నితిన్ గడ్కరీకి మధ్యతరగతి ప్రజలంటే ఎందుకింత కోపం అని పలువురు ప్రశ్నిస్తూ పోస్టులు చేస్తున్నారు. అయితే నితిన్ గడ్కరీ తాజా వ్యాఖ్యల వెనుక ఈ విమర్శలే కారణమా లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా?

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# ఉదయం నిద్ర లేవగానే అలా అనిపిస్తుందా..?

కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు కామన్‌గా మారాయి. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసే కొన్ని తప్పులు. ఉదయం నిద్రలేవగానే కడుపు ఉబ్బరంగా, భారంగా అనిపిస్తుందా..? ఈ సమస్య మీకు మాత్రమే కాదు, చాలామందికి సర్వసాధారణంగా మారింది. ఆధునిక జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం దీనికి ప్రధాన కారణాలు. రాత్రిపూట భారీ భోజనం చేయడం వల్ల గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమంది ఈ సమస్యలకు మందులపై ఆధారపడతారు. కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల సులభంగా ఉపశమనం పొందవచ్చు. మన జీర్ణవ్యవస్థలో కార్బోహైడ్రేట్లు, చక్కెర, ఫైబర్ వంటి పదార్థాలు పూర్తిగా జీర్ణం కానప్పుడు, అవి పెద్ద ప్రేగులోకి చేరుకుంటాయి. అక్కడ ఉన్న బ్యాక్టీరియా వాటిని విచ్ఛిన్నం చేసేటప్పుడు గ్యాస్ ఏర్పడుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇతర ఆరోగ్య సమస్యలు రావొచ్చు. ఉదయం వేడినీరు: మీకు గ్యాస్ సమస్యలు ఎక్కువగా ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు వేడినీరు తాగండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, కడుపు తేలికపడటానికి సహాయపడుతుంది. కావాలంటే నిమ్మరసం కలిపి తాగితే శరీరం నుండి అదనపు సోడియం బయటకు వెళ్తుంది. తేలికైన ఆహారం: రాత్రిపూట భారీ భోజనం గ్యాస్, ఉబ్బరానికి ప్రధాన కారణం. కాబట్టి రాత్రి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తినడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల ఉదయం కడుపు తేలికగా ఉంటుంది. హెర్బల్ టీ : పుదీనా, అల్లం, మెంతులతో చేసిన టీ తాగడం వల్ల గ్యాస్ నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఈ పదార్థాలు జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేందుకు సహాయపడతాయి. ఉదర మసాజ్: కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం కోసం సున్నితంగా ఉదర మసాజ్ చేసుకోవచ్చు. చేతితో వృత్తాకార కదలికలో బొడ్డు చుట్టూ మసాజ్ చేయడం వల్ల గ్యాస్ బయటకు వెళ్లి కడుపు తేలికగా అనిపిస్తుంది. ఈ సహజ పద్ధతులను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, గ్యాస్ సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# రాత్రి బ్రష్ చేయకపోతే ఏమవుతుంది..?


పళ్లు తోముకోవడానికి నిద్రకు సంబంధం ఉందనే విషయం మీకు తెలుసా..? అవును రాత్రిపూట బ్రష్ చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయి. ఉదయం కంటే రాత్రిపూట బ్రష్ చేసుకోవడమే ఆరోగ్యానికి మంచిది. దంతాలు శుభ్రం చేసుకోకపోతే.. అది మీ చిరునవ్వుతో పాటు ప్రశాంతమైన నిద్రను కూడా దూరం చేస్తుంది. చాలామందికి రాత్రి భోజనం చేశాక బ్రష్ చేసే అలవాటు ఉంటుంది. కానీ అది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు.. మీ నిద్ర, మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపే కీలకమైన అంశం. పడుకునే ముందు దంతాలు శుభ్రం చేసుకోకపోతే.. అది మీ చిరునవ్వుతో పాటు ప్రశాంతమైన నిద్రను కూడా దూరం చేస్తుంది. మనం నిద్రపోతున్నప్పుడు నోటికి విశ్రాంతి దొరుకుతుందని అనుకుంటాం. కానీ అప్పుడే నోటి వాతావరణంలో పెద్ద మార్పులు చోటుచేసుకుంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట లాలాజలం ఉత్పత్తి దాదాపు సగానికి పడిపోతుంది. లాలాజలం అనేది నోటికి సహజమైన రక్షణ వ్యవస్థ లాంటిది. ఇది యాసిడ్స్‌ను అదుపులో ఉంచి, దంతాలపై ఉన్న ఎనామిల్‌ను రిపేర్ చేస్తుంది. లాలాజలం తగ్గడం వల్ల బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. ఇది దంతాలపై పాచి పేరుకుపోవడానికి, చిగుళ్లు బలహీనపడటానికి కారణమవుతుంది. రాత్రి సమయంలో మన శరీరం తనను తాను రిపేర్ చేసుకుంటుంది. కానీ నోట్లో బ్యాక్టీరియా యాక్టివిటీ ఎక్కువగా ఉంటే ఈ హీలింగ్ ప్రాసెస్ ఆగిపోయి, ఇన్‌ఫ్లమేషన్ మొదలవుతుంది అని వైద్యులు చెబుతున్నారు. అందుకే ఉదయం బ్రష్ చేయకపోవడం కన్నా రాత్రి బ్రష్ చేయకపోవడం ఎక్కువ హానికరమని హెచ్చరిస్తున్నారు. సరైన నిద్ర లేకపోతే రోగనిరోధక శక్తి తగ్గి, చిగుళ్ల సమస్యలు పెరుగుతాయి. అదేవిధంగా పుచ్చిపోయిన పళ్లు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, లేదా నిద్రలో పళ్లు కొరుక్కోవడం వంటి సమస్యలు మీ నిద్ర నాణ్యతను దెబ్బతీస్తాయి. రాత్రిపూట మీ నోటిని పట్టించుకోకపోతే, అది మీ చిరునవ్వును, నిద్రను రెండిరటినీ పాడు చేస్తుంది అని డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. భోజనం, స్నాక్స్: పడుకోవడానికి కనీసం 6090 నిమిషాల ముందు ఏమీ తినకండి. రాత్రిపూట తినే ఆహారం బ్యాక్టీరియాకు ఆహారంగా మారుతుంది. పూర్తి శుభ్రత: రోజూ రాత్రి బ్రష్ చేయడం, ఫ్లాసింగ్, టంగ్ క్లీనింగ్ తప్పనిసరి. మౌత్‌వాష్: ఘాటైన మెంతాల్ ఉన్న పేస్ట్‌లు కాకుండా, పుదీనా లేదా లవంగ నూనె ఉన్న మౌత్‌వాష్ వాడటం మంచిది. ఇది నోటి జూన బ్యాలెన్స్‌ను కాపాడటానికి సహాయపడుతుంది. గురక, పళ్లు కొరకడం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్లు సూచించిన నైట్ గార్డులు వాడాలి. ఇవి దవడ కండరాలకు విశ్రాంతినిచ్చి, గాలి ప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే రాత్రిపూట చిగుళ్ల వాపు రక్తంలో కలిసి గుండె జబ్బులు , డయాబెటిస్ వంటి ప్రమాదాలను పెంచుతుంది. ముఖ్యంగా పిల్లలు, పంటి క్లిప్పులు ఉన్న టీనేజర్లు, మందులు వాడే వృద్ధులు, ఒత్తిడితో బాధపడేవారు రాత్రిపూట నోటి ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. పడుకోవడానికి మూడు, నాలుగు గంటల ముందు షుగర్ ఉన్న పానీయాలు, కెఫీన్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండటం వల్ల నిద్ర, నోటి ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయి.



# బరువు తగ్గడంలో సహాయపడే పండ్లు..

ప్రస్తుతం అనేకమంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు ఒకటి. సరైన బరువును మెయింటైన్ చేయకపోతే పలు ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. ముఖ్యంగా గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఊబకాయం ఏర్పడి రోజువారీ పనులకు, ఆరోగ్యకరమైన జీవన శైలికి ఆటంకం కలిగిస్తుంది. కాబట్టి వ్యాయామాల ద్వారా, తీసుకునే ఆహారాల ద్వారా బరువును నియంత్రించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే అధిక బరువును తగ్గించడంలో సహాయపడే 5 ముఖ్యమైన పండ్లు ఏవి? ఏ విధంగా సహాయపడతాయో ఇప్పుడు చూద్దాం. 1. యాపిల్ :అధిక బరువు తగ్గడంలో సహాయపడే అద్భుతమైన పండు యాపిల్. ఎందుకంటే ఇందులో ఫైబర్ ( ముఖ్యంగా పెక్టిన్) అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను స్లో డౌన్ చేసి, ఆకలిని తగ్గిస్తుంది. ఒక మీడియం సైజ్ యాపిల్‌లో సుమారు 95 కేలరీలు, 4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు జీవక్రియను మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా యాపిల్‌లోని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. ఇది ఆకస్మిక ఆకలిని కంట్రోల్ చేస్తుంది. అయితే యాపిల్‌ను తొక్కతో సహా తినడం బెటర్ ఉత్తమం. ఎందుకంటే తొక్కలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి రోజుకు ఒక యాపిల్ తినడం అధిక బరువును తగ్గిస్తుంది. 2. బెర్రీలు : స్ట్రాబెర్రీ, బ్లూ బెర్రీ, రాస్బెర్రీ ఇలా బెర్రీలు ఏవైనా తక్కువ కేలరీలతో, అధిక ఫైబర్ అండ్ యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఒక కప్పు స్ట్రాబెర్రీలలో 50 కేలరీలు, 3 గ్రాముల ఫైబర్, బ్లూబెర్రీలలో 85 కేలరీలు, అలాగే 4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. ఇవి విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్‌తో జీవక్రియను పెంచుతాయి. అలాగే శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. బెర్రీలలోని లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఆకలిని నియంత్రిస్తుంది. వీటిని స్మూతీలలో, ఓట్స్‌లో, లేదా సలాడ్‌లలో చేర్చవచ్చు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో గ్రీక్ యోగర్ట్‌తో కలిపి తినడం లేదా సాయంత్రం స్నాక్‌గా తీసుకోవడం ఉత్తమం.

3. అవకాడో : అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, విటమి ఇ, కె, ఫోలేట్ ఉంటాయి. సగం అవకాడోలో సుమారు 120160 కేలరీలు, 7 గ్రాముల ఫైబర్ ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు ఆకలిని తగ్గించి, జీవక్రియను మెరుగుపరుస్తాయి. అవకాడోలోని ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుది. ఇది ఎక్కువ సేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఇందులోని పొటాషియం శరీరంలో నీటి సమతుల్యతను నిర్వహిస్తుంది. అవకాడోను సలాడ్‌లలో, టోస్ట్‌పై (అవకాడో టోస్ట్), లేదా స్మూతీలలో ఉపయోగించవచ్చు. రోజుకు సగం అవకాడో తినడం సరిపోతుంది, ముఖ్యంగా లంచ్ లేదా డిన్నర్‌లో చేర్చడం మంచిది. బరువు తగ్గడంలో అద్భుతంగా పనిచేస్తుంది. 4. దానిమ్మ : దానిమ్మ బరువు తగ్గించడానికి గొప్ప ఎంపిక, ఎందుకంటే ఇది తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ (7 గ్రాములు) కలిగి ఉంటుంది. ఇందులోని పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు శరీరంలో కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. జీవక్రియ రేటును పెంచుతాయి. దానిమ్మ గింజలు ఆకలిని నియంత్రించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. దానిమ్మ గింజలను తాజాగా తినవచ్చు, సలాడ్‌లలో చల్లుకోవచ్చు లేదా జ్యూస్‌గా తీసుకోవచ్చు. ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఒక కప్పు గింజలు తినడం మంచిది. w





# వెయిట్ లాస్ అవ్వాలనుకుంటున్నారా?

ఈ మధ్య వెయిట్ లాస్ అవ్వాలి, స్లిమ్‌గా, ఫిట్‌గా కనిపించాలని చాలా మంది అనుకుంటున్నారు. అందుకోసం జిమ్‌లకు వెళ్తూ వర్కౌట్స్ చేస్తున్నారు. అయితే వెయిట్ లాస్ అయ్యేందుకు వ్యాయామం ఎంత ముఖ్యమో, సరైన ఆహారం తీసుకోవడం, అనారోగ్యకరమైన ఆహారానికి దూరంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. కానీ కొందరూ ఇవేవి పాటించకుండా ఏది పడితే అది తింటూరు. దీని వల్ల వారు త్వరగా బరువు తగ్గలేరు.మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు సోడా, ప్యాక్ చేసిన జ్యూస్, ఎనర్జీ డ్రిరక్స్ వంటి హై షుగర్ జ్యూసెస్‌ను అస్సలూ తీసుకోకండి. వాటికి బదులుగా సాధారణ నీరు, నిమ్మరసం, చియా విత్తనాలతో గోరువెచ్చని నీరు, ఆపిల్ సైడర్ వెనిగర్ నీరు, గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ లేదా తక్కువ కేలరీలు కలిగిన సాఫ్ట్ డ్రిరక్స్‌ను తీసుకోవచ్చు. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే, ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్, డోనట్స్ వంటి వేయించిన ఆహారాలకు కూడా దూరంగా ఉండండి. బదులుగా, గ్రిల్డ్, ఎయిర్-ఫ్రైడ్, ఉడికించిన లేదా బేక్ చేసిన ఆహారాన్ని తినండి. దీనివల్ల మీరు తక్కువ కేలరీలు తీసుకుంటారు. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు వైట్ బ్రెడ్, వైట్ రైస్, పాస్తా, పేస్ట్రీలు వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లను తినకండి. వాటికి బదులుగా మీరు హోల్ గ్రెయిన్ బ్రెడ్, బ్రౌన్ రైస్, బాస్మతి రైస్, ఓట్స్, చిలగడదుంపలు వంటివి తినడం అలవాటు చేసుకోండి. డైట్‌లో ఉండి కూడా చాలా మంది అల్పాహారంలో చిప్స్, కుకీలు, క్రాకర్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలను తినడానికి ఇష్టపడతారు. కానీ బరువు తగ్గేటప్పుడు వీటిని తినడం అనేది సరికాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బదులుగా మీరు సలాడ్, డ్రై ఫ్రూట్స్, సీడ్స్ లేదా గ్రీక్ పెరుగుతో మీ బ్రేక్‌ఫాస్ట్ లేదా ఈవినింగ్ స్నాక్స్‌ను ఫుల్‌ఫిల్ చేయవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు ముఖ్యంగా ఐస్ క్రీం, స్వీట్ డెజర్ట్‌లకు దూరంగా ఉండండి. వాటి స్థానంలో బెర్రీలు, అరటిపండుతో గ్రీకు పెరుగును తినండి. కావాలంటే మీరు లైట్‌గా డార్క్ చాక్లెట్ కూడా తినవచ్చు.

# తెల్లజామ - ఎర్రజామ.. ఆరోగ్యానికి ఏది మంచిది..?



మనకి అందుబాటులో ఉండే చవకైన, ఆరోగ్యకరమైన పండ్లలో జామ ఒకటి. ఇది పోషకాల నిధి. విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఈ పండు, తెల్ల, పింక్ రంగుల్లో లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల జామల్లో కొన్ని తేడాలు ఉన్నాయి. తెల్ల జామకాయ సాధారణంగా లేత ఆకుపచ్చ నుండి పసుపు రంగులో ఉంటుంది. లోపల తెల్లని గుజ్జుతో, గింజలు ఎక్కువగా ఉంటాయి. వీటి రుచి కాస్త వగరుగా, తీపిగా ఉంటుంది. విటమిన్ జ, డైటరీ ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఇందులో అధికం. సాధారణంగా వీటిని జెల్లీ, జామ్ తయారీకి ఉపయోగిస్తారు. పింక్ జామకాయ లోపల గులాబీ రంగు గుజ్జు ఉంటుంది. వీటిలో విటమిన్ జతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది టమాటాలో ఉండే దాని కంటే కూడా ఎక్కువ. లైకోపీన్ క్యాన్సర్ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి. పింక్ జామ రుచి చాలా తీపిగా, సువాసన ఘాటుగా ఉంటుంది. వీటిలో గింజలు తక్కువ, కండ ఎక్కువగా ఉండటం వల్ల జ్యూస్‌లు, స్మూతీలు, సలాడ్‌లకు ఇది బెస్ట్ ఆప్షన్. షుగర్ పేషెంట్లకి రెండు రకాల జామలు మంచివే అయినప్పటికీ, తెల్ల జామకాయ మరింత మేలు చేస్తుంది. తెల్ల జామలో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదిస్తుంది, తద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ వేగంగా పెరగకుండా చూస్తుంది. అందుకే షుగర్ పేషెంట్లకు తెల్ల జామ బెస్ట్ ఆప్షన్‌గా నిపుణులు చెబుతున్నారు. జామలో తక్కువ క్యాలరీలు ఉండటం, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పింక్ జామలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెటబాలిజాన్ని మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా తెల్ల జామలో గింజలు ఎక్కువ. పింక్ జామలో తక్కువగా ఉంటాయి. తెల్ల జామ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. పింక్ జామలో నీటి శాతం ఎక్కువ ఉండటం వల్ల త్వరగా పాడైపోతుంది. గుండె ఆరోగ్యం, కంటి చూపు మెరుగుపరచడానికి పింక్ జామలో ఉండే లైకోపీన్, కెరోటినాయిడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. మొత్తానికి, జామకాయ ఏ రంగుదైనా మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ప్రతి రోజూ ఒక జామకాయ తింటే డాక్టర్ అవసరం ఉండదని కూడా నిపుణులు చెబుతారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు


ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## భారీగా తగ్గిన హోండా బైక్ ధరలు

కేంద్ర ప్రభుత్వం టూవీలర్స్‌పై జీఎస్టీ స్లాబ్‌ను 28% నుంచి 18%కి తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీని వల్ల 350 సీసీ, ఆ లోపు సామర్థ్యం ఉన్న బైక్‌ల ధరలు గణనీయంగా తగ్గుతాయి. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ప్రముఖ టూవీలర్ల తయారీ సంస్థ హోండా, తమ బైక్‌ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. వినియోగదారులకు మరింత చేరువయ్యేలా ఈ ధరల తగ్గింపు ఉంటుందని కంపెనీ తెలిపింది. ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం టూవీలర్ పరిశ్రమకు ఊతమిస్తుందని, అమ్మకాలు పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. హోండా కంపెనీ ఈ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని నేరుగా వినియోగదారులకు బదిలీ చేయనుంది. మోడల్‌ను బట్టి గరిష్ఠంగా రూ.18,000 వరకు ధరలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా, యాక్టివా స్కూటర్‌పై రూ.7,000, డియో స్కూటర్‌పై రూ.7,000, యాక్టివా 125పై రూ.8,000 వరకు తగ్గింపు ఉంటుందని హోండా పేర్కొంది. అలాగే, హోండా షైన్ 100సీసీపై రూ.5,000, హార్నెట్ 2.0పై రూ.13,000, సీబీ350పై రూ.18,800 వరకు ధరలు తగ్గే అవకాశం ఉంది. ఈ ధరల తగ్గింపుతో టూవీలర్లను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది శుభవార్త. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం, దానిని అనుసరించి హోండా తీసుకున్న చర్యలు టూవీలర్ మార్కెట్‌లో సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ధరలు తగ్గడం వల్ల మధ్యతరగతి ప్రజలకు బైక్‌లు మరింత అందుబాటులోకి వస్తాయి. ఇది అమ్మకాల వృద్ధికి దోహదం చేయడంతో పాటు, ఇతర కంపెనీలు కూడా తమ బైక్‌ల ధరలను తగ్గించేందుకు ప్రోత్సహిస్తుంది. మొత్తంగా, ఈ నిర్ణయం భారతీయ టూవీలర్ పరిశ్రమకు ఒక కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని, ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# యూపీఐ పేమెంట్స్ లిమిట్ భారీగా పెంపు




భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత పెంచేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. సెప్టెంబర్ 15 నుంచి యూపీఐ వ్యవస్థలో కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వీటితో వినియోగదారులు పెద్ద మొత్తంలో కూడా సులభంగా లావాదేవీలు చేయగలుగుతున్నారు.ఇప్పటి వరకు అధిక మొత్తాల చెల్లింపుల కోసం వినియోగదారులు చెక్కులు లేదా నెట్ బ్యాంకింగ్‌పై ఆధారపడాల్సి వచ్చేది. కానీ కొత్త నిబంధనలతో ఈ ఇబ్బంది తగ్గనుంది. ధ్రువీకరించిన వ్యాపారులకు రోజుకు రూ.10 లక్షల వరకు చెల్లించవచ్చు. ఇది యూపీఐ వినియోగంలో ఒక విప్లవాత్మక మార్పు.వ్యక్తుల మధ్య నగదు బదిలీ పరిమితి మాత్రం యథాతథంగా ఉంది. రోజుకు రూ.1 లక్ష వరకు మాత్రమే పంపుకోవచ్చు. అంటే, కొత్త పరిమితులు కేవలం నిర్దిష్ట కేటగిరీల వ్యాపార లావాదేవీలకే వర్తిస్తాయి.

బీమా రంగంలో యూపీఐ వినియోగం పెరగనుంది. ఒక్కో లావాదేవీకి రూ.2 లక్షల పరిమితిని రూ.5 లక్షలకు పెంచారు. రోజుకు గరిష్టంగా రూ.10 లక్షలు చెల్లించే అవకాశం ఉంది. దీనితో పాలసీ హోల్డర్లకు మరింత సౌకర్యం కలగనుంది.బ్యాంక్ రుణాలు లేదా ఈఎంఐ చెల్లింపులకు కూడా యూపీఐ ద్వారా సౌలభ్యం ఏర్పడిరది. ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకు రూ.10 లక్షల వరకు చెల్లించవచ్చు. పెద్ద మొత్తాల ఈఎంఐలు చెల్లించే వారికి ఇది ఒక మంచి నిర్ణయం. ప్రయాణ ఖర్చుల చెల్లింపులకు కూడా పరిమితి పెరిగింది. ఇప్పటి వరకు రూ.1 లక్ష ఉండగా, ఇప్పుడు రూ.5 లక్షలకు పెరిగింది. రోజుకు గరిష్టంగా రూ.10 లక్షలు వరకు చెల్లించవచ్చు. టూర్ ప్యాకేజీలు బుక్ చేసే వారికి ఇది ప్రయోజనం. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులో యూపీఐ ఉపయోగం మరింత పెరగనుంది. ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకు రూ.6 లక్షలు వరకు చెల్లించవచ్చు. వినియోగదారులు ఇప్పుడు పెద్ద మొత్తాల బిల్లులు కూడా యూపీఐ ద్వారానే క్లియర్ చేయవచ్చు.నగల కొనుగోళ్లకు కూడా సౌకర్యం కల్పించారు. లావాదేవీ పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెరిగింది. రోజుకు రూ.6 లక్షల వరకు చెల్లించవచ్చు. నగల వ్యాపారులకు ఇది ఉపయోగకరంగా మారనుంది.Gవవీ పోర్టల్‌లో పన్నులు, డిపాజిట్ల చెల్లింపుల పరిమితి కూడా పెరిగింది. ఇప్పటి వరకు రూ.1 లక్ష ఉండగా, ఇప్పుడు రూ.5 లక్షలకు పెరిగింది. దీంతో ప్రభుత్వ లావాదేవీలు డిజిటల్‌గా మరింత వేగవంతమవుతాయి. డిజిటల్ టర్మ్ డిపాజిట్ల కోసం కూడా పరిమితి పెంచారు. రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం ద్వారా కస్టమర్లకు అదనపు సౌకర్యం కలిగించనున్నారు.ఈ మార్పులు డిజిటల్ లావాదేవీల వినియోగాన్ని మరింత విస్తరించనున్నాయి. బీమా, రుణాలు, ప్రయాణాలు, నగల కొనుగోళ్లు, ప్రభుత్వ సేవలు వంటి విభాగాల్లో యూపీఐ వినియోగం పెరుగుతుందని ఎన్‌సీపీఐ నమ్ముతోంది. కొత్త నిబంధనలతో భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడనుంది.



## మరింత అగాథంలోకి రూపాయి

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత అగాథంలోకి జారింది. చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 88.47కు పతనమయ్యింది. అమెరికా, భారత్ మధ్య చోటు చేసుకుంటున్న టారిఫ్ ఆందోళనలు రూపాయి విలువను చరిత్రలో ఇది వరకు ఎప్పుడు లేని కనిష్ట స్థాయికి పడేలా చేస్తున్నాయి. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 36 పైసలు పతనమై 88.47కి దిగజారి.. ఆల్‌టైం కనిష్ట స్థాయిని చవి చూసింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.11 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.47 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 5న 88.38 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత భారీ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లకు తోడు, విదేశీ నిధుల బయటకు తరలిపోవడం, డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని అగాథంలోకి నెట్టాయి.


# ఆర్బీఐ భారీ భూకొనుగోలు - ముంబై రియల్ ఎస్టేట్‌లో సంచలనం




భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) రియల్ ఎస్టేట్ రంగంలో భారీ అడుగు వేసింది. ఇప్పటికే ముంబై మింట్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం, అనేక ఆస్తులు కలిగి ఉన్నప్పటికీ, ఇప్పుడు కొత్త ప్రదేశాన్ని సొంతం చేసుకోవడం చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంతో ఆర్బీఐ తన ఉనికిని మరింత బలోపేతం చేయాలని చూస్తోంది.ఆర్బీఐ ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి 4.61 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ కోసం ఏకంగా రూ.3,472 కోట్లు చెల్లించింది. ఈ మొత్తం ఈ ఏడాది రియల్ ఎస్టేట్ రంగంలో జరిగిన అతిపెద్ద భూమి కొనుగోలు విలువగా గుర్తించబడిరది. వ్యాపార వర్గాల ప్రకారం, ఇప్పటివరకు ముంబైలో ఇంత భారీ రేటుతో భూమి కొనుగోలు జరగడం ఇదే మొదటిసారి. ఈ భూమి ముంబైలోని మంత్రాలయ, బాంబే హైకోర్టు, ప్రముఖ కార్పొరేట్ హెడ్‌క్వార్టర్స్‌కు సమీపంలో ఉంది. ఇది నారిమన్ పాయింట్ ప్రాంతానికి దగ్గరగా ఉండటం విశేషం. నారిమన్ పాయింట్ దేశంలోనే అత్యంత ఖరీదైన వ్యాపార కేంద్రంగా గుర్తింపు పొందింది. అక్కడ భూమిని సొంతం చేసుకోవడం దాదాపు అసాధ్యమేనని నిపుణులు చెబుతారు. అలాంటి ప్రదేశంలో ఆర్బీఐ కొత్తగా భూమిని కొనుగోలు చేయడం పెద్ద విజయంగా భావిస్తున్నారు .ఈ ఒప్పందం రియల్ ఎస్టేట్ రంగంలో హాట్ టాపిక్‌గా మారింది. భారీ మొత్తంలో జరిగిన ఈ డీల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది. నిపుణుల అంచనాల ప్రకారం, ఈ కొనుగోలు ముంబై రియల్ ఎస్టేట్ విలువలను మరింత పెంచే అవకాశం ఉంది. అంతేకాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రీమియం ప్రదేశాల్లో ఆస్తుల ధరలు మరింత ఎగసిపడతాయని భావిస్తున్నారు. ఆర్బీఐ ఇప్పటికే అనేక ప్రధాన కేంద్రాల్లో ఆస్తులను కలిగి ఉన్నప్పటికీ, ముంబైలో మరో కీలక స్థలం సొంతం చేసుకోవడం వ్యూహాత్మకంగా చూస్తున్నారు. రాబోయే కాలంలో ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంలో, కొత్త అవసరాలను తీర్చడంలో ఈ ప్రాపర్టీ ఉపయుక్తంగా మారనుంది.ఈ భారీ కొనుగోలు దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశమైంది. ఎందుకంటే, ఇంత పెద్ద స్థాయిలో భూమిని సొంతం చేసుకోవడం ఆర్బీఐ స్థిరమైన ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా, రాబోయే కాలంలో ఇతర ఆర్థిక సంస్థలకు కూడా ఇది ఒక ప్రేరణగా మారవచ్చని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ముంబైలోని ప్రీమియం ప్రాంతంలో ఆర్బీఐ చేసిన ఈ భారీ భూమి కొనుగోలు ఈ ఏడాది దేశంలోనే అతిపెద్ద భూ ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఇది కేవలం రియల్ ఎస్టేట్ రంగానికే కాకుండా, భారత ఆర్థిక రంగానికి కూడా ఒక కీలక మలుపు అని చెప్పవచ్చు.

## 2047 నాటికి 5-10 ట్రిలియన్ డాలర్లకు చేరుకోనున్న భారత రియల్ ఎస్టేట్

దేశ రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా 2047 నాటికి 510 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కొలియర్స్, కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) సంయుక్త నివేదిక తెలిపింది. అంటే మన కరెన్సీలో ఇది రూ. 441.5 లక్షల కోట్ల నుంచి రూ. 883.2 లక్షల కోట్లకు పెరగవచ్చు. దీనివల్ల దేశ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి దాదాపు ఐదో వంతు సహకారమని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం 4 ట్రిలియన్ డాలర్లు(రూ. 353.2 లక్షక కోట్లు)గా ఉన్న మన దేశ జీడీపీ, 2047 నాటికి రూ. 3540 ట్రిలియన్ డాలర్ల(రూ. 3,0913,533 లక్షల కోట్ల)కు పెరుగుతుందని నివేదిక అంచనా కట్టింది. ప్రధానంగా పట్టణీకరణ, మౌలిక సదుపాయాల వృద్ధి, పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి కారణంగా ప్రస్తుతం 0.3 ట్రిలియన్ డాలర్లు(రూ. 26.5 లక్షల కోట్లు) అంటే జీడీపీ 68 శాతం విలువ కలిగిన రియల్ ఎస్టేట్ రంగం 2047 సమయానికి జీడీపీలో 1420 శాతానికి చేరుకునే అవకాశాలు ఉన్నాయి. ప్రజల్లో మార్పు, పెరుగుతున్న ఆదాయం, సొంత ఇళ్లు ఉండాలనే ఆసక్తి కారణంగా నివాస ఇళ్ల అమ్మకాలు ప్రస్తుతం ఉన్న 34 లక్షల యూనిట్ల నుంచి 2047 నాటికి 810 లక్షల యూనిట్లకు పెరుగుతాయని అంచనా.



# లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు భారత స్టాక్ మార్కెట్లు గురువారం కూడా పాజిటివ్ ట్రెండ్‌ను కొనసాగించాయి. వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు, ఇన్వెస్టర్లకు కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా, నిఫ్టీ తొలిసారిగా చరిత్రాత్మకమైన 25,000 పాయింట్ల మైలురాయిని అధిగమించడం మార్కెట్ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. రోజంతా ట్రేడిరగ్‌లో ఒడిదొడుకులు కనిపించినప్పటికీ, చివరికి సూచీలు గణనీయమైన లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ 123.58 పాయింట్లు పెరిగి 81,548.73 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 32.40 పాయింట్లు పెరిగి 25,005.50 వద్ద ముగిసింది. ఒక దశలో సెన్సెక్స్ 81,642 గరిష్ట స్థాయిను తాకింది. కొన్ని వారాల క్రితం అమెరికా భారత్‌పై అనూహ్యంగా 50 శాతం టారిఫ్‌లు విధించడంతో మార్కెట్ తీవ్ర దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఆ ప్రభావంతో నిఫ్టీ 24,400 స్థాయికి పడిపోయింది. అయితే దేశీయ ఆర్థిక వ్యవస్థ బలమైన పునాది, ప్రభుత్వ వ్యూహాత్మక స్పందన, జీఎస్టీ వంటి సంస్కరణలు మార్కెట్‌ను తిరిగి గాడిలోకి తీసుకువచ్చాయి. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ ప్రకారం, 'భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా టారిఫ్‌ల ప్రభావం తక్కువగా ఉంటుందన్న అంచనాలు ఇన్వెస్టర్ల నమ్మకాన్ని పెంచాయి' అని తెలిపారు. సెక్టార్ల వారీగా చూస్తే, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలు బలంగా నిలిచాయి. ఎఫ్‌ఎంసీజీ షేర్లు కూడా లాభపడ్డాయి. అయితే ఐటీ, ఆటో రంగాలు మాత్రం ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ బాస్కెట్‌లో ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు మంచి లాభాలను నమోదు చేశాయి. మరోవైపు, ఇన్ఫోసిస్, టైటాన్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in